క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



పుష్పగుచ్ఛం అందజేస్తున్న కళాకారుల సంఘం నాయకులు

పాల్వంచ: పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అజ్మీర స్వామిని పలువురు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కమిషనర్‌కు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వీఆర్‌కె.ఆచార్యులు సన్మానించారు. అదే విధంగా తెలంగాణా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వర రావు సన్మానించారు. పాల్వంచ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు పాకాలపాటి రోశయ్య చౌదరి, డోలి సారయ్య, శ్రీపాద సత్యనారాయణ, రాంమోహన్ రెడ్డి, ఖాశీం, గోవర్ధన్‌లు సన్మానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, బద్ది కిశోర్, చాంద్ పాషా, లోగాని మురళీ, చంద్రగిరి తదితరులు పాల్గొన్నారు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీకి..



పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీఎం షాలెంరాజు

సింగరేణి(కొత్తగూడెం): తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ ఎస్.కృష్ణ ఆదిత్యను సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు శనివారం ఐటీసీ గెస్ట్‌హాస్‌లో సన్మానించారు. గోదావరి వరద నియంత్రణ ప్రత్యేక అధికారిగా వచ్చిన సందర్భంగా జీఎం కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం కొత్తగూడెం ఏరియా పరిధిలోని జీకే ఓసీ, జేవీఆర్, కిష్టారం ఓసీలతో జరిగే బొగ్గు ఉత్పత్తి, ప్రాజెక్టుల వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎన్విరాన్‌మెంట్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

టేకులపల్లి: పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కోట వీరబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద మామిడి, నిమ్మ, జామ, నారింజ, సపోట, జీడి మామిడి, మునగ, పామాయిల్, డ్రాగన్ ఫ్రూట్, దానిమ్మ, యాపిల్‌బేర్ తోటలు పెంచేందుకు ఆసక్తి గల రైతులు ఈనెల 31లోపు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి, బోరు బావితో పాటు విద్యుత్ సదుపాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు పండ్ల మొక్కలు, తోట నిర్వహణ ఖర్చులు ఇస్తామని పేర్కొన్నారు. కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆర్ఓఎఫ్ఆర్ పాస్‌బుక్ (1బీ), ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, ఆధార్ కార్డుతో అనుసంధానమైన బ్యాంకు వివరాలు దరఖాస్తుతో జత చేయాలని తెలిపారు.

వాహనాలకు లక్కీ డ్రా

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియా హాస్పిటల్‌లో రెండు అంబులెన్సులు కేటాయించేందుకు ఈ నెల 25న లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్టు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లలో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి డ్రా తీసి ఖరారు చేస్తామని పేర్కొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

జూలూరుపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మాయ మాటలు చెప్పి మోసం చేస్తోందని సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్ అన్నారు. శనివారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకునే సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమయ్యారన్నారు. గృహలక్ష్మీ పథకాన్ని అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం

పాల్వంచరూరల్: మండలపరిధిలోని దంతలబోరు ఎస్సీకాలనీకి చెందిన గాయపడ్డ కార్మికుడు తమ్మల రవిని శనివారం సర్పంచ్ గద్దల రమేష్ పరామర్శించి రూ.3వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

శాశ్వత పరిష్కారం ఎన్నడో..?

పాత కొత్తగూడెంలో శిథిలావస్థలో ఇళ్లు

- జీటలు బారి, స్లాబ్ లీకులతో కూలేందుకు సిద్ధంగా..
- నాలుగేళ్లుగా పునరావాసంతో సరిపెడుతున్న వైనం
- ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటున్న బాధితులు



గోడలు బీటలుబారి శిథిలావస్థకు చేరిన ఇళ్లు

కొత్తగూడెంఅర్బన్: వర్షాలు పడితే ఇంట్లో ఉండలేని స్థితితో ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రాణం భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు కాలనీ ప్రజలు. ఇదంతా జిల్లా కేంద్రం పాత కొత్తగూడెం ఎస్సీ కాలనీ ప్రజల దుస్థితి. ఈ కాలనీలో దాదాపు 50 పైగా శిథిలావస్థకు చెందిన ఇళ్లు ఉన్నాయి. ఈ ఇళ్లను 1995 సంవత్సరంలో ప్రభుత్వ పథకాలతో నాసిరకంగా నిర్మాణం చేసుకున్నారు. ఇళ్ల నిర్మాణం జరిగిన కొత్తలో అంతా బాగానే ఉన్నా రానురాను వర్షాలకు శిథిలావస్థకు చేరాయి. నాలుగు సంవత్సరాలుగా ఆ కాలనీలోని ప్రజల ఇళ్లు ఒక్కొక్కటిగా కూలిపోవడం మొదలయ్యింది. కొంత మంది ఇళ్ల గోడలకు బీటలు వచ్చాయి. మరికొన్ని పడిపోగా, కొన్ని పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇక స్లాబుల నుంచి వర్షపు నీరు కారుతూ ఇళ్ల మడుగు చేరుతుంది. కారుతున్న స్లాబు కారణంగా ఇళ్లంతా కూడా కరెంట్ షాక్ వస్తోంది. దీని వలన వర్షాకాలంలో ప్రజలు ఆయా ఇళ్లలో ఉండలేని స్థితి నెలకొంది. ఇదంతా కూడా నాలుగు సంవత్సరాలుగా జరుగుతూనే ఉంది.

పునరావాసానికే పరిమితం..

ప్రతీ వర్షాకాలం అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు ఆ కాలనీకి వెళ్లి ఆయా ఇళ్లలోని ప్రజలను పునరావాస కేంద్రంనకు తరలిస్తున్నారు. వర్షాకాలం ముగిసిన తర్వాత మళ్లీ వారిని ఆయా ఇళ్లకు పంపిస్తున్నారు కాని శాశ్వత పరిష్కర దిశగా ఆలోచనలు చేయడం లేదు. ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న ఇళ్లను అక్కడి ప్రజలు వదిలివెళ్లలేక, వర్షాలకు అందులో ఉండలేక అవస్థలు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వేడుకోలు..

ప్రతీ ఏడాది వర్షాకాలంలో పునరావస కేంద్రానికి తరలించడం కాకుండా శాశ్వతంగా ఇళ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం హామీలు మాత్రమే ఇచ్చి మళ్లి మరుసటి ఏడాది కనిపిస్తున్నారని, ఇలా ప్రతీ సంవత్సరం సర్వసాధారణం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి కాలనీ ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నారు. కాలనీ ప్రజలంతా కూడా కూలీపనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారని, కూలీ డబ్బులతో ఇళ్లు నిర్మాణం చేసే స్థాయి వారి దగ్గర లేదంటున్నారు. కనీసం మరమ్మతులు చేయించుకోవడానికి కూడా డబ్బులు లేవని, ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వమే ఆదుకోని ఇళ్ల నిర్మాణం చేయించాలని కోరుతున్నారు.



పెచ్చులూడిపోయిన స్లాబ్

ప్రతీ ఏడాది ఇదే దుస్థితి



కాలనీలోని ఇళ్లంతా కూడా శిథిలావస్థకు చేరాయి. ఇళ్లు ఎప్పుడు కూలిపడిపోతాయో తెలియని పరిస్థితి ఉంది. ప్రతీ ఏడాది అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి పునరావాస కేంద్రంనకు తరలిస్తున్నారే తప్పా, ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవడం లేదు.

– గుర్రం వరలక్ష్మీ, కాలనీ మహిళ

పునరావాస కేంద్రమే దిక్కు



వర్షాలు ఎడతెరపి లేకుండా కురిసినప్పడల్లా పునరావస కేంద్రమే దిక్కు అవుతుంది. అధికారులు భోజనం, వైద్య శిబిరం ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మాకు శాశ్వతంగా ఇళ్ల నిర్మాణం చేయిస్తే బాగుఉంటుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

– రమణ, కాలనీ మహిళ

ఎప్పడు కూలతాయో తెలియదు



కాలనీలోని ఇళ్లు వర్షాలకు ఎప్పడు పడుతాయో తెలియదు. ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టి శాశ్వత ఇళ్ల నిర్మాణం చేయించాలి. గతంలో కూడా ప్రభుత్వ పథకంతోనే ఇళ్ల నిర్మాణం చేసుకున్నాం. ప్రభుత్వం స్పందించి సహాయం అందించాల్సిన అవసరముంది.

– బీకటి వెంకన్న

పోడు పట్టాలు మంజూరు చేయాలి



పాల్వంచ: మాట్లాడుతున్న సాబీర్ పాషా

పాల్వంచ: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 90వేల ఎకరాల పోడు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా అన్నారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు ఏర్పాటు చేసిన పోడు రైతుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష 60వేల ఎకరాలకు మాత్రమే పోడు పట్టాలు మంజూరు చేశారని, జిల్లాలో ఇంకా 90 ఎకరాల పోడు పట్టాలు రాలేదన్నారు. ప్రభుత్వం చేతులు దులుపుకునే ఆలోచన వీడి పోడు భూములకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. పట్టాలు ఇచ్చే వరకు సీపీఐ రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాదం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్ రావు, అడుసుమిలి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, నరహరి, నాగేశ్వరరావు, ఎండి.పాషా, మల్లయ్య, రాందాస్, వజ్జా నారాయణ, వెంకయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ పట్టాలివ్వండి



ఇల్లెందు: రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎన్డీ నాయకుడు మధు

ఇల్లెందు: గిరిజన గిరిజనేతర పేదలందరికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది. ఎన్డీ ఆధ్వర్యంలో శనివారం ఐతా ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనేక ఏళ్లుగా ఏజెన్సీలో పేదల పోడు భూములు సాగు చేసుకుంటున్నారని, అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలు ఇస్తామని ప్రకటించిన సీఎం మొండి చేయి చూపారన్నారు. అనంతరం కొన్ని తీర్మానాలు చేశారు. ఎన్డీ నేత తుపాకుల నాగేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, నాయకులు ఆవునూరి మధు, డి.శంకర్, ఎస్ఏ నబీ, నాయిని రాజు, యదళ్లపల్లి సత్యం, ముద్రగడ వంశీ, నగరాపు రాములు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించండి

ఇల్లెందు: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని విద్యార్థునులకు, ఉపాధ్యాయులకు రొంపేడు వైద్యాధికారి డాక్టర్ కవిత సూచించారు. శనివారం పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు చేశారు. వేడి ఆహారం భుజించాలని, ఆహారం మీద మూత లుపెట్టి ఉంచాలని సూచించారు. ఆవాస ప్రాంతాలలో నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ రూపాదేవి, హెచ్‌ఎం పద్మావతీ, హెల్త్ ఎడ్యుకేటర్ టి.విజయ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు జ్ఞానేశ్వరీ, సింధూ, ఆశ కార్యకర్త రత్నకుమారీ పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

కల్వర్టు నిర్మించరూ..



మండలంలోని బాలాజీనగర్ పంచాయతీ సంజయ్‌నగర్‌లో రెండు సీసీ రహదారుల మధ్య పైపు కల్వర్ట్ నిర్మాణాన్ని విస్మరించారు. ఈ కారణంగా అటుగా వచ్చిన వాహన చోదకులు, పాదచారులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మట్టికూడా కొట్టుకుపోతుండటంతో రహదారి మరింత ప్రమాదకరంగా మారింది. అధికారులు తక్షణం స్పందించి కల్వర్ట్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - ఇల్లెందురూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : నీలిమ, కార్యదర్శి, బాలాజీనగర్ పంచాయతీ
సెల్ నంబర్ : 9346931114

శిలాఫలకం దిమ్మె తొలగింపు



దిమ్మెను తొలగిస్తున్న కార్మికులు

సాక్షి ఎఫెక్ట్..

టేకులపల్లి: మండలకేంద్రంలోని ప్రధాన రహదారి జంక్షన్ మధ్యలో దివంగత వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకం దిమ్మెను మూడు వారాల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో దిమ్మె కింద పడింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంగా మారి అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో 'తొలగించేది ఎవరు?' అనే శీర్షికన ఈనెల 18న సాక్షిలో ప్రత్యేక వార్తా కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎంపీడీఓ కోట వీరబాబు కార్యదర్శి ఎల్.కిరణ్‌ను ఆదేశించడంతో శనివారం శిలాఫలకం దిమ్మెను తొలగించారు.

మొక్కలు పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

ఇల్లెందు: పట్టణంలోని కొత్త కాలనీ 13వ వార్డులో కౌన్సిలర్ కడకంచి పద్మ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. వీరస్వామి, వార్డు ఆఫీసర్ అనిల్‌కుమార్, ఆర్పీ కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే పోరాటం



మాట్లాడుతున్న మధు

సూపర్‌బజార్(కొత్తగూడెం): మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో దశలవారీ పోరాటాలకు సిద్ధమవుతామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా సదస్సు జి.పద్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... భోజన కార్మికులకు మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని, అసెంబ్లీలో ప్రకటించిన తేదీ నుంచి పెంచిన రూ.2వేలు వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కోరారు. కార్మికుల శ్రమ ఫలితంగానే రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం నడుస్తుందన్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని దీనికి అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని కోరారు. కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని, కాటన్ యూనిఫాం ఇవ్వాలని, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌డి సుల్తానా, నాయకురాళ్లు వెంకటనరసమ్మ, అరుణ, సమ్మక్క, క్రాంతి, ఈసం మల్లమ్మ, కుమారి, యామిని, ఈశ్వరమ్మ, జయమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార యాత్రలో నాయకులు



యాత్రలో కామేష్, నాయకులు

కొత్తగూడెంఅర్బన్: బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ చేపట్టిన బహుజన రాజ్యాధికార యాత్ర శనివారం పెద్దపల్లి నియోజకవర్గం ఏలిగేడు మండలంలో జరుగుతుండగా జిల్లా నాయకులు పాల్గొన్నారు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, జిల్లా కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, జమ్ముల కుమారి, తుమ్మ వంశీ పాల్గొన్నట్లు వివరించారు.

గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలి

సింగరేణి(కొత్తగూడెం): ఐదేళ్లుగా సింగరేణి మహిళా కళాశాల గెస్ట్ ఫ్యాకల్టీ, లెక్చరర్లను రెన్యువల్ చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం సింగరేణి డైరెక్టర్ పా ఎన్. బలరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోషియేషన్ అధ్యక్షుడు కోట శివశంకర్ మాట్లాడుతూ... వీరందరు ఇదే ఉద్యోగాన్ని నమ్ముకుని పనిచేస్తున్నారని, ఇదే వారికి వారి కుటుంబాలకు జీవనాధారమైన నేపథ్యంలో వారిని రెన్యువల్ చేయాలని విజ్ఞప్తిచేశారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె కొనసాగుతోంది. శనివారం నిరసనలు, భిక్షాటన నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



జూలూరుపాడు: భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

నిందితులను కఠినంగా శిక్షించాలి



సూపర్‌బజార్(కొత్తగూడెం): కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న మహిళా సమాఖ్య నాయకులు

ఇల్లెందు: మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఇల్లెందులోని అఖిలపక్షం పేర్కొంది. శనివారం ఇల్లెందులోని బుగ్గవాగు వద్ద గల భగత్ సింగ్ విగ్రహం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసింది. గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, నాయకులు ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వరరావు, డి.శంకర్, ఎస్ఏ నబీ, నాయిని రాజు, యదళ్లపల్లి సత్యం, ముద్రగడ వంశీ, నగరాపు రాములు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌బజార్(కొత్తగూడెం): మణిపూర్ ఘటనను నిరసిస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి మాట్లాడగా కరిష రత్నకుమారి, ధనలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, షమీమ్, పుష్ప, రాజేశ్వరి, శారద, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: ఆదివాసీ మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని కొమరం భీం ఫౌండేషన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జూలూరుపాడులో కొమరం భీం ఫౌండేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. భీం ఫౌండేషన్ కమిటీ సభ్యులు బచ్చల లక్ష్మయ్య, సోడె శ్రీరామ్, పూనెం సూరయ్య, మల్కం వీరభద్రం, మడి రవి, తెల్లం మహేష్, సిద్దెబోయిన మోహన్, తాటి అరుణ్ కుమార్, అరెం రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మణిపూర్‌లో ఆదివాసీ మహిళ అత్యాచార ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మోకాళ్ల సుగుణ డిమాండ్ చేశారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. నాయకులు చీమల సమ్మక్క, శిరోమణి, కళ్యాణి, సుమ, అమల, స్వర్ణ, భద్రమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: మణిపూర్ ఘటనకు నిరసన యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనంచేసి నిరసన వ్యక్తంచేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ కుమార్ నాయకులు ఉస్మాన్ అలి, హెచ్ మధు, గిరిప్రసాద్, బట్టు అరుణ్, కుందవరపు శ్యాంప్రసాద్, కొత్తా నిఖిల్, బాబి, తరుణ్, సాయిలు పాల్గొన్నారు.

టేకులపల్లి: మణిపూర్‌లో మహిళలపై జరిగిన అకృత్యాలు, అమానుషం, అమానవీయమైన చర్య అని, నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సుజాతనగర్: మణిపూర్ ఘటనకు నిరసనగా సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, నాయకులు శ్రీనివాసరావు, కొండే కృష్ణ వీర్ల సత్యం, బాబా, బైరు వేణు, కాసు శ్రీనివాసరెడ్డి, గంగయ్య, ముత్తయ్య, హనుమంతు, వెంకటేశ్వరావు, పేరయ్య పాల్గొన్నారు.



ఇల్లెందు: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



సుజాతనగర్‌లో..



జూలూరుపాడు: నిరసన తెలుపుతున్న నాయకులు



ఇల్లెందురూరల్: పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో..